RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

శని వారం
04-03-2023
సంపుటి - 08,
సంచిక - 268
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## సోనియాకు
### అస్వస్థత..ఆస్పత్రికి తరలింపు




**న్యూఢిల్లీ, మార్చి 3 (సమసమాజం):** కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. శ్వాస సంబంధిత వ్యాధితో ఆమె బాధపడుతున్నారు. దీంతో ఆమెను ఢిల్లీలోని గంగా రామ్ హాస్పిటల్లో చేర్పించారు. బ్రాంకైటీస్(ఃసనీనిఇఖరతిబితిబ) వ్యాధికి సోనియా చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఆమె హాస్పిటల్‌లో చేరడం ఇది రెండవసారి. జనవరిలో కూడా శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్‌తో ఆమె బాధపడ్డారు. కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో కూడా పలుమార్లు ఆమె చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

## భారత ప్రజాస్వామ్య వ్యవవస్థపై దాడి

దాడిని నిలువరించేందుకు యత్నిస్తున్నాం

కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో రాహుల్ ప్రసంగం



**లండన్, మార్చి 3 (సమసమాజం):** భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి జరుగుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రజాస్వా మ్యంపై దాడిని నిలువరిం చేందుకు తాము ప్రయత్ని స్తున్నామని కాంగ్రెస్ ఎంపీ పేర్కొన్నారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో శుక్రవారం ఉపన్య సించిన రాహుల్ ..మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అవసరమైన వ్యవస్థలు నిర్భ ందానికి లోనవుతున్నాయని వ్యాఖ్యానించారు. తనపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్ వాడుతోందని అన్నారు. 21వ శతాబ్దంలో బోధనలు అనే అంశంపై వర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. విపక్ష నేతలపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్‌ను వినియోగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన ఫోన్‌పైనా 3వ పేజీలో...

## ఢిల్లీకన్నా రాజభవనే దగ్గర





సిఎస్ శాంతికుమారిపై గవర్నర్ పరోక్ష విమర్శలు

**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** ప్రగతిభవన్, రాజ్‌భవన్ మధ్య సంబంధాలు రచ్చగా మారాయి. గవర్నర్ అండ్ గవర్నమెంట్ మధ్య ఏర్పడిన వివాదాలతో బిల్లులన్నీ ఆగిపోయాయి. దీంతో గవర్నర్ టార్గెట్‌గా అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది కేసీఆర్ సర్కార్.. కేసీఆర్ ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరగనుంది. ఈ క్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం, సీఎం తీరుపై విమర్శలు గుప్పించారు. బిల్లులు ఆమోదంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీకోర్టుకు వెళ్లడంపై.. పరోక్షంగా విమర్శలు చేశారు. ఢిల్లీ కంటే రాజ్‌భవన్ దగ్గరగా ఉందంటూ గవర్నర్ తమిళిసై గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎస్ శాంతికుమారిపై గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్‌కు రావడానికి టైమ్ లేదా అంటూ గవర్నర్ సీఎస్‌ను విమర్శించారు. ప్రొటోకాల్ పాటించరా..? ఢిల్లీ కంటే రాజ్‌భవన్ దగ్గరగా ఉందన్న విషయం గుర్తించుకోవాలని.. మరోసారి గుర్తుచేస్తున్నానంటూ పేర్కొన్నారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన మీకు.. అధికారికంగా రాజ్‌భవన్‌ని సందర్శించడానికి టైం దొరకలేదు.. మర్యాదపూర్వకంగా పిలిచినా మర్యాద లేదు అంటూ గవర్నర్ తమిళిసై అసహనం వ్యక్తంచేశారు. స్నేహపూర్వకంగా సందర్శించినా, మాట్లాడినా.. ఇంతకంటే సులువుగా బిల్లులు ఆమోదం జరిగేవి అంటూ తమిళిసై వివరించారు. స్నేహపూర్వక చర్చల ద్వారానే బిల్లులు ఆమోదం పొందుతాయని గవర్నర్ పేర్కొన్నారు.

## గవర్నర్ తమిళిసై పై మంత్రి జగదీష్ రెడ్డి హాట్ కామెంట్స్



**నల్లగొండ, మార్చి 3 (సమసమాజం):** రాజ్ భవన్ పైరవీలకు కేంద్రంగా మారకూడదు. తెలంగాణా బిల్లుల ఆమోదానికి ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు పోతుంది. రాజకీయ దురుఉద్దేశ్యంతో తెలంగాణా బిల్లుల మీద సంతకాలు పెట్టలేదు, తెలంగాణా అభివృద్ధిని అడ్డుకునేందుకే గవర్నర్ వ్యవహరిస్తున్నారు.

*- మంత్రి జగదీష్ రెడ్డి*

## తెలంగాణలో బిజెపికి స్థానం లేదు
# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
### హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో రేవంత్



**కరీంనగర్, మార్చి 3 (సమసమాజం):** తెలంగాణ ప్రభుత్వ పాలనలో మార్పు లక్ష్యంగా తన యాత్ర ఫర్ చేంజ్ సాగుతోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. 19 రోజులుగా సాగుతున్న తన యాత్రలో ప్రజలు అనేక సమస్యలు తన దృష్టికి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి స్థానం లేదని.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగుతోంది. మల్లాపూర్‌లో ఉన్న రేవంత్ రెడ్డి.. అక్కడి స్థానికులు, చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చిరు వ్యాపారులు తమకు బ్యాంకు నుంచి రావాల్సిన రుణాలు రావడం లేదని రేవంత్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. తమ బిడ్డలను పీజీ చదివించినా ఇంతవరకు ఉద్యోగాలు రాలేదని కొందరు రేవంత్ వద్ద వాపోయారు. ఈసారి మహిళా శక్తిని చాటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపటిన పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వేలాది మంది కార్యకర్తలు ఆయనతో కలిసి నడిచారు. గ్రామగ్రామాన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ వైఖరిని ఎండగట్టారు. తప్పకుండా అధికారంలోకి వస్తామని, ప్రాజెక్టులు పూర్తి 3వ పేజీలో...

## పెద్ద కొడుకులా కెసిఆర్ ఉన్నాడు

హరీష్ రావుతో పెద్దావిడ చమత్కారం



**సిద్దిపేట,మార్చి 3 (సమసమాజం):** కేసీఆర్‌పై ఓ వృద్ధురాలు ప్రశంసల వర్షం కురిపించింది. ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉన్న కేసీఆర్ ఉండగా.. మాకేం తక్కువ అని ఆ పెద్దమ్మ కొనియాడింది. కన్న బిడ్డల్లా మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని తెలిపింది. కేసీఆర్ పెద్ద కొడుకులా ఉండగా మాకేంది బిడ్డా.. అంటూ హరీశ్‌రావుతో వృద్ధురాలి ముచ్చట పెటటింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరూ ఊహించని విధంగా, మిగతా రాష్ట్రాలు ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయి. దాంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్‌పై ఓ వృద్ధురాలు ప్రశంసల వర్షం కురిపిం చింది. ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉన్న కేసీఆర్ అండగా ఉండగా.. మాకేంది బిడ్డా.. అని హరీశ్‌రావుతో ఓ వృద్ధురాలు ముచ్చటించారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఓ ఇంటి ముందు కూర్చున్న ఓ వృద్ధురాలితో హరీశ్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు.

## లంచం కేసులో కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే కుమారుడు

నోట్ల కట్టలతో పట్టుబడ్డ అధికార పార్టీ నేత తనయుడు



**బెంగళూరు,మార్చి3 (సమ సమాజం):** లంచం కేసులోకర్ణాటక బిజెపి ఎమ్మెల్యే కుమారుడు పట్టుబడ్డాడు. ఆయన నివాసం నుండి ఇప్పటివరకు రూ.6 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. బిజెపి ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ మాదల్ నివాసంలో జరిపిన సోదాల్లో భారీగా నగదు పట్టిబడినట్లు కర్ణాటకకు చెందిన లోకాయుక్త అవినీతి నిరోధక విభాగం తెలిపారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రముఖ బ్రాండ్ మైసూర్ శాండిల్ సోప్‌లను తయారు చేసే కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెట్స్ లిమిటెడ్ (కెఎస్‌డిఎల్)కి మాదల్ విరూపాక్షప్ప చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన కుమారుడు బెంగళూరు నీటి సరఫరా మరియు మురుగు నీటి బోర్డు (బిడబ్ల్యుఎస్‌ఎస్‌బి)లో చీఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. సబ్బులు, ఇతర డిట్జర్గ÷ంట్లు తయారీకి అవసరమైన ముడిసరుకు కోసం కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ప్రశాంత్ మాదల్ లంచం అడిగినట్లు పిర్యాదు అందిందని లోకాయుక్త అధికారులు తెలిపారు.

## పెద్దకొడుకులా పెన్షన్ ఇస్తున్న కెసిఆర్

అంకిరెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**సిద్దిపేట,మార్చి 3 (సమ సమాజం):** కన్న కొడుకు చూడక పోయినా ఇంటికి పెద్ద కొడుకులా సీఎం కేసీఆర్ పెన్షన్ అందిస్తున్నారని మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఆయన సిద్ధిపేట జిల్లాలోని చిన్నకోడూర్ మండలంలోని చెర్ల అంకిరెడ్డి పల్లి గ్రామంలో పర్యటించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడుతూ..గత పాలకుల హయాంలో కరెంట్, ఎరువుల కొరతలు వుండేవన్నారు. ఇప్పుడు 24 గంటల కరెంట్ రైతులకు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల కండ్లలో నీరు వచ్చేవి..నేడు సీఎం కేసీఆర్ కృషితో ప్రాజెక్టులతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. రైతు బంధు కింద రూ. 7.50 కోట్లు అందించాం. 10 రోజులలో రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా చెరువులు నింపి, సాగు నీరు అందిస్తున్నామని అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో రూ. 1 000 పెన్షన్ కూడా ఇవ్వడం లేదని, తెలంగాణలో రూ. 2వేలు పెన్షన్ అందిస్తున్నట్లు హరీష్ తెలిపారు.

## 5న ఢిల్లీకి ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 5న ఢిల్లీకి వెళ్లనున్నారు. బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ వుమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో కవిత పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఎంపీలు జయంత్ చౌదరీ, సంజయ్ సింగ్, హాకీ ఇండియా ప్రెసిడెంట్, మాజీ ఎంపీ దిలీప్ టిర్కే హాజరవుతారు. బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ వుమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, షట్లర్ పీవీ సింధు, బాక్సర్ నిఖత్ జరీన్ నామినేట్ అయ్యారు

### రెండోరోజూ బిఆర్‌ఎస్ ధర్నాలు
## గ్యాస్ ధరల పెంపు మండిపడ్డ నేతలు

- తక్షణమే మోడీ గద్దె దిగాలని నేతల డిమాండ్
- సికింద్రాబాద్‌లో తలసాని ధర్నాలు
- ఖమ్మంలో మంత్రి పువ్వాడ




**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** గ్యాస్ ధరలపై బిఆర్‌ఎస ఆధ్వర్యంలో రెండోరోజూ నిరసనలు కొనసాగాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు చేపట్టారు. సిలిండర్లతో ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మోడీ డైన్ డౌన్ నినాదాలను మార్మోగించారు. గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా ఖమ్మం ధర్నా చౌక్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించాయి. మంత్రి 3వ పేజీలో...

### హైదరాబాద్ నగరంలో
# పరువు హత్య

- ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడి మర్డర్
- రెక్కీ నిర్వహించి దూలపల్లిలో ఉన్న యువకుడిపై దాడి
- పెళ్లి చేసుకున్న యుతి కళ్లముందే నరికివేత




**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** హైదరాబాద్ నగరంలో పరువు హత్య కలకలం రేపింది. ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు యువకుడిని దారుణంగా చంపేశారు. వెంటాడి వేటాడి హత్య చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి క్లళెదుటే నడిరోడ్డుపై కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఆ తర్వాత యువతిని తమ వెంట తీసుకెళ్లారు. ఈ ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కూతురు ఎదుటే.. ఆమె ప్రేమించిన వ్యక్తిని దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది. యువకుడిని దారుణ హత్య చేసిన షాకింగ్ ఘటన మేడ్చల్ జిల్లా దూలపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరీశ్ అనే డీజే ఆపరేటర్.. కొన్ని నెలల క్రితం దూలపల్లి సూరారం కాలనీకి వచ్చి తన తల్లితో కలిసి నివాసం ఉంటున్నాడు. గతంలో హరీశ్ ఎర్రగడ్డ ప్రాంతంలోని ఎల్లారెడ్డి గూడలో నివాసం ఉండేవాడు. ఆ సమయంలో వేరే వర్గానికి చెందిన యువతిని ప్రేమించాడు. ఈ విషయంలో యువతి తల్లిదండ్రులు హరీశ్‌ను హెచ్చరించారు. అప్పుడు నివాసం మార్చిన హరిశ్.. యువతితో ప్రేమను కొనసాగించాడు. కొన్నాళ్ల తర్వాత ఆమెను పెళ్లి కూడా చేసుకున్నాడు. అయితే, పెద్దలకు తెలియకుండా వివాహం 3వ పేజీలో...

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500కే సిలిండర్

హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో జీవన్ రెడ్డి



**జగిత్యాల, మార్చి 3 (సమసమాజం):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా జగిత్యాలలో పాదయాత్ర ప్రారంభించిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ.450 ఉండేదని, ఇప్పుడు రూ.1250 పెరిగిందని ఆరోపించారు. రాజస్థాన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆయన.. అక్కడ రూ.550 ను ప్రభుత్వమే భరిస్తోందని చెప్పారు. తమ పార్టీ అధికారంలో వస్తే రూ.500 కే సిలిండర్ మీ ఇంట్లో దించుతామని స్పష్టం చేశారు. పెంచిన సిలిండర్ ధరను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.100 కోట్లు పెట్టడానికైనా రెడీగా ఉందని, బీఆర్‌ఎస్ ఓటుకు నోటు ఇవ్వడానికైనా రెడీగా ఉందని ఆరోపించారు. కానీ తన వద్ద డబ్బులు లేవన్న జీవన్ రెడ్డి... ఓట్లు మాత్రం వేయాలని విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## సుప్రీం తీర్పు చెంపపెట్టు !

అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. తాజాగా ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టం వచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం.. వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం చేస్తూ ఇచ్చిన ఆదేశాలు ప్రజల్లో వ్యవస్థల పట్ల, సుప్రీం పట్ల భరోసాను నింపాయని చెప్పాలి. అదేవిధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని కూడా చెప్పాలి. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంతమైనదని జస్టిస్ జోసెఫ్ పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనరు (సిఇసి), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచన ను స్వాగతించాల్సిందే. న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం ఇచ్చిన తీర్పు నిజంగా విప్లవాత్మక మైనదిగానే చూడాలి. ఇదే సందర్భంలో ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పార్లమెంట్ కొత్త చట్టం తీసుకొచ్చేంతవరకు త్రిసభ్య కమిటీ విధానమే అమల్లో ఉంటుందని కూడా సుప్రీం స్పష్టం చేసింది. ఒకవేళ ప్రతిపక్ష నేత హౌదా ఎవరికీ లభించ నప్పుడు, ప్రతిపక్షంలో అతి పెద్ద పార్టీకి కమిటీలో ప్రాతినిధ్యం ఉండాలని సుప్రీం కోర్టు నిర్దేశిరచింది. అయితే, ఎన్నికల కమిషనర్ల తొలగింపు ప్రక్రియ, సిఇసిల తొలగింపు మాదిరే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ధర్మాసనం ఈ సందర్భంగా నొక్కి చెప్పింది. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుందని అభిప్రాయ పడింది. రాజ్యాంగ పరిధిలోనే ఇసి పని చేయాలని కూడా పేర్కొంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా వ్యవహరిం చాలని సూచించింది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో ఎన్నికల కమిషనర్ల స్వతంత్రత, ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి కొన్ని అంశాలపై వ్యాఖ్యానించింది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టు కుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్ని స్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకునే విధానమే ప్రజాస్వామ్యం అన్న అబ్రహం లింకన్ నిర్వచనాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ఉటంకించింది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని సుప్రీం స్పష్టం చేసింది. ప్రధాని మోడీ, బిజెపిల అక్రమాలను గట్టిగా నిలదీయలేని పరిస్థితులతో ఎన్నికల కమిషన్ తన విశ్వసనీయతను తనే దెబ్బ తీసుకొంటోంది. ఇకపోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య తేడా వచ్చింది. అలాగే దాదాపు 25 లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఇలాంటి అక్రమాలు అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం అని సుప్రీం గగుర్తించింది. ఎన్నికల కమిషనర్లను కేంద్ర ప్రభుత్వమే నియమించే ప్రస్తుత విధానం మారాలన్న డిమాండ్‌కు సుప్రీం తీర్పుతో పరిస్కారం దక్కినట్లు అయ్యింది. ప్రధాని, ప్రతిపక్ష నేత,ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సూచనల మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించే విధానం అమలులోకి రావాల్సిన అవసరం వుందన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని మరింత పారదర్శకం గా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతు అవుతున్న పట్టింపు లేకుండా పోయింది. ఇలా ఉత్పన్నమైన సమస్యలకు అనుమానాలకు ఇసి వద్ద సమాధానం లేదు. వీటికి సమాధానం చెప్పగలిగేలా ఇసి జవాబుదారీగా ఉండేలా చట్టాలు రూపొందించాలి. అధికార పార్టీకి కొమ్ముకాసే విధానాలు పోవాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేసామనే నమ్మకాన్ని పొందుతారు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

(మొదటి పేజీ తరువాయి) పెగాసస్‌తో నిఘా పెట్టారని వివరించారు. తనతో సహా విపక్ష నేతలపై ఫోన్లపై నిఘా పెట్టారని, తాను ఫోన్‌లో మాట్లాడేసమయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. మీడియా, న్యాయవ్యవస్థను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని మైనారిటీలు, దళితులు, గిరిజనులపై దాడులతో చెలరేగుతూ అసమ్మతిని అణిచివేస్తోందని దుయ్యబట్టారు. వారం రోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ బిగ్ డేటా, ప్రజాస్వామ్యం, భారత్ –చైనా సంబంధాలపై జరిగే పలు సెషన్స్‌లో పాల్గొంటారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ బ్రిటన్ చాప్టర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపడంతో పాటు వారాంతంలో లండన్‌లో జరిగే భారత సంతతికి చెందిన వారితో సమావేశమవుతారు.



# తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- టిఎస్ జనరల్ సెక్రటరీగా అన్నమనేని సుధాకర్ రావ్ నియామకం
- కరీంనగర్ జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సింగరావ్
- సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి సోమనర్సయ్య



**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ 2గా కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖులు అన్నమనేని సుధాకర్ రావుని నియమించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నర్సింగరావ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి సోమనర్సయ్య ను నియమిస్తున్నామని వెల్లడించారు. ఈ మేరకు అసోసియేషన్ కార్యవర్గం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంపా నాగేందర్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. మిల్లింగ్ ప్రక్రియ, రైస్ ఇండస్ట్రీపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా ఇటు ఇండస్ట్రీకి అటు ప్రభుత్వానికి మధ్య వారధిగా సుధాకర్ రావు పనిచేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నియామకం ద్వారా తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం మేరకు మిల్లింగ్ ప్రక్రియ వేగంగా జరగడానికి, మిల్లింగ్ ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారాలకు దోహదపడుతుందని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మంత్రి అమర్‌నాథ్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్

**విశాఖపట్టణం,మార్చి 3 (సమసమాజం):** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు విశాఖ ఆరో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కమ్ రైల్వే న్యాయస్థానం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రైల్వే స్టేషన్‌లోకి అనధికారికంగా ప్రవేశించారని ఐదేళ్ల కిందట అమర్‌నాథ్ పై కేసు నమోదైంది. 2018లో ప్రత్యేక హోదా, రైల్వే జోన్ డిమాండ్ చేస్తూ స్టేషన్?లోకి అనధికార ప్రవేశం చేశారు. విశాఖ–పలాస ప్యాసింజర్ రైలును నిలిపేసి రైల్‌రోకో నిర్వహించారు. దీంతో గుడివాడ అమర్ తో పాటు పలువురు వైసీపీ నేతలు ఉన్నటు రైల్వే అధికారులు గుర్తించారు. విచారణలో భాగంగా నిందితులు ఫిబ్రవరి 27న న్యాయ స్థానంలో హాజరు అవ్వాలి. కానీ..గుడివాడ అమర్‌నాథ్, జాన్ వెస్లీలు కోర్టుకి హాజరు కాకపోవడంతో నాన్ బెయిల్ అరెస్ట్ వారంటీ జారీ కేసును మార్చి 7వ తేదీకి వాయిదా వేసింది.

# మద్యం వ్యాపారంలో కీలక సూత్రధాని కవిత

రాష్ట్రంలో మహిళల సమస్యలపై ఎందుకు స్పందించలే

మహిళా గవర్నర్‌ను అవమానిస్తున్నా ఎందుకు మౌనం

కవిత తీరుపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** మద్యం వ్యాపారంలో పాత్రధారి, సూత్రధారి కవిత అని,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ...లిక్కర్ స్కాం లో అరెస్టు అయితే సింపతీ కోసం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందించని కవిత మహిళా హక్కుల కోసం పోరాడుతాననడం విచిత్రంగా ఉందని యెద్దేవా చేశారు. మహిళా గవర్నర్‌పై నీచమైన పరుషపదజాలం వాడుతున్నా పట్టించుకోని కవిత ఢిల్లీలో ధర్నా చేస్తుందట అని అన్నారు. కవిత ఓ మహిళా ద్రోహి అని... మహిళల ఉసురు తగులుతుందని బీజేపీ నేత శాపనార్థాలు పెట్టారు. కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి ఏడడుగులు వేసి.. గవర్నర్‌కు అనుమానాలు నివృత్తి చేస్తే బిల్లులు ఒకే అవుతాయన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి తన నిరసన చెబుతారన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. గ్యాస్ ధరల పెంపు ఆయిల్ కంపెనీలు పెంచుతాయని... అయినా ధరలు పెరగకుండా చూడమని మోదీ ఆర్థిక మంత్రికి సూచించారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రీతి మృతి కేసులో రెండో రోజు సైఫ్ విచారణ

## వివరాలు రాబట్టే ప్రయత్నంలో పోలీసులు

**వరంగల్, మార్చి 3 (సమసమాజం):** డాక్టర్ ప్రీతి మృతి కేసులో సైఫ్ ను పోలీసులు రెండో రోజు విచారించారు. కోర్టు అనుమతితో సైఫ్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఖమ్మం జైలు నుంచి వరంగల్‌కు తీసుకువచ్చిన పోలీసులు మ్టటెవాడ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నారు. ప్రీతితో ఉన్న గొడవలు, ఆమెను వేధింపులకు గురి చేయడానికి గల కారణాలను, చార్జ్‌షీట్‌లో పేర్కొన్న అంశాలు, టెక్నికల్ ఎవిడెన్స్‌పై సైఫ్‌ను విచారిస్తున్నారు. కోర్టు అనుమతితో నాలుగు రోజుల పాటు సైఫ్‌ను పోలీసులు విచారించనున్నారు. మరోవైపు మెడికో ప్రీతి ఆత్మహత్య ఉదంతంలో కాకతీయ వైద్య కళాశాల, ఎంజీఎం ఆస్పత్రి అనస్తిషియా విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జునరెడ్డి పై ప్రభుత్వం బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. నాగార్జునరెడ్డిని భూపాలపల్లి ప్రభుత్వ వైద్యకళాశాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరు పీజీ విద్యార్థుల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించడంలో విభాగం అధిపతి డాక్టర్ కె.నాగార్జునరెడ్డి ఉదాసీనంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వచ్చాయి. విద్యార్థుల మధ్య సమన్వయాన్ని చేకూర్చాల్సిన హెచ్‌వోడీ ఆ విషయాలు పట్టించుకోకపోవడం కూడా డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు ఉసిగొల్పాయి. ప్రధానంగా డాక్టర్ ప్రీతి ఫిర్యాదుపై సకాలంలో స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదనీ ప్రభుత్వానికి నివేదికలు అందినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ప్రీతి కుటుంబ సభ్యులు కీలకమైన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రీతి సోదరుడు పృథ్వీ మాట్లాడుతూ... ప్రీతి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆధారాలు లేవన్నారు. మా అక్క ప్రీతి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. తాము ఆరోపణలు చేస్తున్న ఏసీపీనే విచారణ అధికారిగా ఉన్నారని... ర్యాగింగ్ కమిటీలోనూ ఏసీపీ తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారని మండిపడ్డారు. కౌన్సిలింగ్ ఇచ్చామంటున్నారు కానీ, మా అక్క చెప్పలేదని పృథ్వీ తెలిపారు.

# టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

## అధికారులను ఆదేశించిన జిల్లా కెలక్టర్

**విజయనగరం, మార్చి 3(సమసమాజం):** ఏప్రిల్ నెల 3 నుండి 18 వ తేదీ వరకు జరగనున్న 10 వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా క్లలెకర్ సూర్య కుమారి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... జిల్లాలో 25 మండలాల్లో 127 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలకు 24,099 మంది రెగ్యులర్ అభ్యర్ధులు, 1,428 ప్రైవేటు అభ్యర్ధులు మొత్తం 25,527 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. పరీక్షల కేంద్రాలను తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు తనిఖీ చేసి ప్రతి రోజు జిల్లా క్లలెకర్ కు నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతీ కేంద్రం వద్దా 144 సెక్షన్ అమలు జరిగేలా చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లను తహశీల్దార్ల ఆధ్వర్యంలో వేస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నా పత్రాల కస్టోడియన్‌గా జిల్లా రెవిన్యూ అధికారి వ్యవహరిస్తారని అన్నారు. పోలీస్ శాఖ ద్వారా జరగవలసిన బందోబస్త్ ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్ గా ఉండాలని హెచ్చరించారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తి అయ్యేవరకు స్టాం÷–రగ్ రూమ్ అయిన కోట హై స్కూల్ వద్ద పోలీస్ బందోబస్త్ ఉండాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖవారు ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని చెప్పారు. ఆర్.టి.సి వారు పరీక్షా సమయాలలో అభ్యర్ధులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి గణపతిరావు, జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, డి.ఎస్.పి శేషాద్రి, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి కుమారి, విద్యుత్ శాఖ ఎస్.ఈ., డిప్యూటీ డి.ఈ.ఓ లు ఆర్.టి.సి ఆర్.ఎం, తదితరులు పాల్గొన్నారు.

## ఔటర్‌పై డివైడర్‌ను ఢీకొన్న టాటా ఏస్ ప్రమాదంలో ఒకరు మృతి

**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** గండిపేట నార్సింగ్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన టాటా ఏస్ వాహనం డివైడర్ ను ఢీకొని పల్టీలు కొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా.. ముగ్గు రూకి తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగంతో దూకుసు రావడంతో అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పెద్ద అంబర్ పేట్ నుండి గచ్చిబౌలి వైపు వెళుతుండగా వాహనం ప్రమాదానికి గురైంది.

## యువకుడి అనుమానాస్పద మృతి

**అనంతపురం,మార్చి 3(సమసమాజం):** మున్సిపాలిటీ పరిధిలోని సురసింగనపల్లిలో గురువారం రాత్రి ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. గుత్తి ఆర్ఎస్ లోని బండిమొటు వీధిలో నివాసం ఉండే రైల్వే లోకో పైలట్ ఆదినారాయణ కుమారుడు మంజునాథ్ (24) ఎస్ఎస్ పల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్దకు వెళ్లాడు. అయితే ఉన్నఫలంగా అతడు మరణించాడు. గుండెపోటుతో మృతి చెందాడా.. లేక ఇతర కారణాలున్నాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రాజధానిపై ఇక అడుగు పడాలి !

# అమరావతిపై తాత్సారంతో మరింత నష్టం




## సుప్రం తీర్పుకు అనుగుణంగా సిద్దపడాలి

**అమరావతి, మార్చి 3 (సమసమాజం):** రాజధాని అమరావతి విషయంలో గత మూడేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా నాలుగేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. ఈ నెల28న సుప్ఈం దీనిపై విచారించనుంది. హైకోర్టు తీర్పు ఆధాంగా సుప్రీం ఏదైనా సూచనలు చేస్తే అమలుకు సిద్దంగా ఉండాలి. విభజన తరవాత ఏపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్నా..సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. ఇప్పటికైనా అమరావతిని కొనసాగించి తోణఱ కార్యక్రమాలు చేపట్టాలి. హైకోర్టు తీర్పును స్వాగతించాలి. రాజధాని అంటే ఏ రాస్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్టటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్ధిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పు జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. అలాగే సుప్రీంలో త్వరగా చర్చ చేయాలన్న అభ్యర్థనను కూడా కోర్టు తిరస్కరించింది. విశాఖకు రాజదానిని తరలించాలన్న ఆత్రుత ఇక్కడ కనిపించింది. నిజానికి మూడేళ్ల క్రితమే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. ఈ క్రమంలో మూడు రాజధానుల పాట పాడుతున్న మంత్రులకు ,ఎమ్మెల్యేలకు గుణపాఠం కావాలి. మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దు పిటిషన్లపై ఏపీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో దీనిపై సమగ్ర చర్చ చేసి కనీసం ఈ ఏడాది కాలంలో అయినా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. సీఆర్డీఏ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి. రాజధానిపై ఎలాంటి చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి లేదని గతంలోనే హైకోర్టు పేర్కొంది. ఈ క్రమంలో జగన్ పట్టుదలకు పోకుండా ప్రజలకోసం పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సచివాలయ నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. రూ.1214.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన కేంద్రీయ సచివాలయం కోసం ఈ కేటాయింపులు చేసింది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతే నని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంతకాలంగా గందరగోళం తొలగడం లేదు. అమరావతి అక్కడే ఉంటుందా లేకపోతే తరలిస్తున్నారా? మరోచోట దీని నిర్మాణం చేస్తారా అన్నది వైఎస్ జగన్ ప్రభుత్వం నుంచి మూడేళ్లుగా ఎలాంటి సంకేతాలు రాలేదు. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏమీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయితే దీనిపై ఇంతగా గందగోళం చెలరేగడానికి కారణం నూటికి నూరుపాళ్లు ప్రభుత్వానిదే తప్పు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, టిడిపిలో ఉన్న పెద్దలకు లబ్ది కలిగించే విధంగా వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి అయ్యాక ఆయన ప్రకటించిన విషయం విదితమే. ఇప్పటి వరకూ రాజధాని అమరావతిలో సుమారు 23 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులు వివిధ దశల్లో వున్నాయి. అమరావతి పరిధిలో టిడిపి నేతలు, ఆ పార్టీ అనుయాయులు కొందరు అప్పట్లో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా అధికార పార్టీవారు చేస్తూ వచ్చారు. కానీ ఏదీ నిరూపించలేక పోయారు. పరిపాలనా కేంద్రమైన రాజధాని విషయంలో అస్పష్టత ఎప్పటికీ మంచిది కాదు. దీంతో పెట్టుబడి పెట్టాలనుకున్న వారు వెనక్కి పోయారు. ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంటనే స్పష్టం చెయ్యాలి.

# కార్పోరేట్లకు ఊడిగం మానాలి

## ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి



**న్యూఢిల్లీ, మార్చి 3 (సమసమాజం):** ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కార్పోరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పుకోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్‌గా మార్చేసింది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తులో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్ మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

# పరిపాలన రాజధాని విశాఖపట్టమే

# గ్లోబల్ సమ్మిట్




- ఎపిలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- గ్లోబల్ సమ్మిట్ వేదికగా సిఎం జగన్ స్పష్టీకరణ

**పారిశ్రామిక దిగ్గజాలతో కలిసి సమ్మిట్‌కు జ్యోతిప్రజ్వలన**

**విశాఖపట్టణం, మార్చి 3 (సమసమాజం):** ఆంధ్రప్రదేశ్ పరిపాలనా రాజధాని విశాఖపట్టణమేనని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ వేదికగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మరోసారి స్పష్టం చేశారు. త్వరలో తాను కూడా విశాఖకే షిఫ్ట్ అవుతానని, ఇక్కడి నుంచే పాలన సాగిస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని జగన్ చెప్పారు. ఏపీలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. భౌగోళికంగా పరిశ్రమలకు ఏపీ అనుకూలం. రాష్ట్రంలో సులువైన పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చినట్లు జగన్ చెప్పారు. దేశ ప్రగతిలో రాష్ట్రం ఎంతో కీలకంగా మారిందని తెలిపారు. ఇక్కడ నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. ఏపీలో రూ.13 లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు 340 ఇన్వెస్ట్ మెంట్ ప్రతిపాదనలు వచ్చినట్లు సీఎం జగన్ వెల్లడించారు. తద్వారా 20 కీలక రంగాల్లో 6 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని సీఎం తెలిపారు. దేశంలో అత్యధిక సముద్రతీర ప్రాంతం ఉందని జగన్ చెప్పారు. ఆరు ఓడ రేవులు రాష్ట్రమంతటా విస్తరించి



విధానం ఉంది. క్రియాశీలక ప్రభుత్వం ఉంది. విశాఖ త్వరలోనే పరిపాలనా రాజధాని కాబోతోంది. నేను కూడా విశాఖ నుంచే పాలన చేయ బోతున్నా. త్వరలోనే ఇది సాకారమవుతుందని వివరించారు. ఏపీ కీలక ఉన్నాయని.. మరో 4 కొత్త పోర్టులు రాబోతున్నాయని వెల్లడించారు. పోర్టులకు సమీపంలో పుష్కలంగా భూములున్నాయని తెలిపారు. సహజ వనరులతో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతోందని జగన్ తెలిపారు. నైపుణ్యం కలిగిన



యువతకు ఏపీలో కొదవలేదన్నారు. పెట్టుబడులకే కాదు ప్రకృతి అందాలకు కూడా విశాఖ నగరం నెలవని వ్యాఖ్యానించారు. శాఖ : 'అడ్వాంటేజ్ ఎపి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో శుక్ర, శని వారాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్' విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో శుక్రవారం ప్రారంభమైంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సు కార్పొరేట్ దిగ్గజ ప్రముఖులు రెండు రోజుల సదస్సులో పాల్గంటున్నారు. రాబోయే రెండేళ్లలో ఈ సమ్మిట్ ద్వారా ఐదు లక్షల మంది ఐటి, హెల్త్ కేర్, డిజిటల్ మార్కెటింగ్ నిపుణులు రాష్ట్రంలో అందుబాటులోకి రానున్నారని ప్రభుత్వం చెబుతోంది. ముందుగా సదస్సుకు విచ్చేసిన ఆహుతులకు సాంప్రదాయ నృత్యరూపకాలతో కళాకారులు స్వాగతం పలికారు. పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి ఎంపి విజయసాయిరెడ్డి, మంత్రులు గుడివాడ అమర్నాథ్, విడదల రజినీ

### భారత నిర్మాణంలో ఎపి కీలక భూమిక

**అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం**

**పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ వెల్లడి**



విశాఖపట్టణం,మార్చి3(ఆర్ఎన్ఎ): నూతన భారతదేశ నిర్మాణంలో ఏపీ రాష్ట్రం కీలక పాత్ర పోషించ నుందని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ అన్నారు. శాఖపట్టణంలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రిలయన్స్ సంస్థల అధినేత ముఖేష్ అంబానీ ప్రసంగించారు. విశాఖపట్టణంలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో భాగస్వామ్యమైనందుకు తనకు చాలా సంతోషంగా ఉందని.. రిలయన్స్ సంస్థలో మేనేజర్లుగా పనిచేసేవారిలో ఎందరో ఏపీ రాష్ట్రానికి చెందినవారున్నారని అన్నారు. తిరుపతి, విశాఖపట్టణం వంటి పట్టణాలతో పాటు అనేక సహజ వనరులున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ముఖేష్ అంబానీ తెలిపారు. పలువురు అంతర్జాతీయ స్థాయి నిపుణులు ఏపీకి చెందినవారున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశానికి ఏపీ ఎంతో ముఖ్యమని రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. రాష్ట్రంలో 5జీ నెట్‌వర్క్ 90శాతం కవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో 5000 కోట్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నట్లు శ్రీ సిమెంట్స్.. మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ బంగూర్ తెలిపారు. కొత్త పెట్టుబడి ద్వారా 5000 మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా 1000 కోట్ల సహకారం లభిస్తుందన్నారు. ., వెల్లడించారు. ఆరోగ్య రంగంలో ఏపీ సర్కార్ కృషి అభినందనీయమనిఅపోలో హాస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి అన్నారు. ఏపీ సర్కార్‌తో అపోలో భాగస్వామిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ఆవిష్కర్త వైఎస్సార్ సేవలను ప్రీతారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని అధికారవర్గాలు భావిస్తున్నాయి. 25 దేశాల నుంచి సుమారు ఎనిమిది వేల మంది అతిథులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ముఖేష్ అంబానీ, కుమార మంగళం బిర్లా, కరణ్ అదానీ, సంజీవ్ బజాజ్, అర్జున్ ఒబెరాయ్, సజ్జన్ జిందాల్, నవీన్ జిందాల్, మార్టిన్ ఎబర్ హార్డ్డ్, హరిమోహన్ బంగూర్, సజ్జన్ భజాంకా వంటి 30కి పైగా స్వాగతం పలికారు. పారిశ్రామిక దిగ్గజాలు జిఐఎస్‌కు చేరుకున్నాయి. లేజర్ షో చూపరులను అలరించింది. తొలుత రాష్ట్ర గీతం 'మా తెలుగు తల్లికి' ఆలాపన చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన సిఎం జగన్ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రసంగించారు. తరువాత మంత్రి బుగ్గన ప్రసంగించారు.



### 14నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

**అమరావతి, మార్చి 3 (సమసమాజం):** ఎపిలో ఈ నెల 14వ తేదీ నుంచి అసెంబ్లీ, శాసన మండలి సమావేశాల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. మార్చి 14న ఉదయం 10 గంటల నుంచి ఉభయసభలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మరోవైపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి సంబంధించి ఉభయ సభలనూ ఉద్దేశించి 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు.

## సినీస్టార్స్, క్రికెటర్లను మోసం చేసిన ముఠా

- సైబర్ ముఠా మోసాలను ఛేదించిన పోలీసులు
- ముఠాలోని ఐదుగురిని అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ,మార్చి 3 (సమసమాజం):** సినీ స్టార్స్, క్రికెటర్ల లాంటి ప్రముఖులను మోసం చేసిన సైబర్ ముఠా కేసును ఢిల్లీ పోలీసులు ఛేదించారు. వారిలో ఎంఎస్ ధోనీ , అభిషేక్ బచ్చన్ , సోనమ్ కపూర్, సచిన్ టెండూల్కర్, సైఫ్ అలీఖాన్, హృతిక్ రోషన్, అలియా భట్, శిల్పాశెట్టి వంటి 95 మంది ప్రముఖులు ఉండడం గమనార్హం. రూ.50 లక్షలకు పైగా మోసం చేసిన ఈ మోసగాళ్ల ముఠాలోని ఐదుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్టు డీసీపీ రోహిత్ మీనా తెలిపారు. అరెస్టయిన నిందితులు సుమారు 95 మంది ప్రముఖుల ప్రభుత్వ ఐడీలను నకిలీలుగా మార్చి, బ్యాంకులను కూడా రూ.50లక్షల వరకు మోసం చేశారని వెల్లడించారు. జీఎస్టీ, పాన్ నంబర్లతో...కొంతమంది బాలీవుడ్ నటీనటులు, క్రికెటర్ల పాన్ కార్డు వివరాలను సైబర్ నేరగాళ్ల బృందం ఆన్ లైన్ లో పొందుపర్చిన జీఎస్టీ నంబర్లు, పాన్ కార్డు వివరాలను సేకరించారు. అనంతరం పుణెకు చెందిన ఫిన్‌టెక్ స్టార్టప్ 'వన్ కార్డ్' నుండి వారి పేర్లతో క్రెడిట్ కార్డులను పొందారు. అలా మోసానికి గురైన వారిలో అభిషేక్ బచ్చన్, శిల్పాశెట్టి, మాధురీ దీక్షిత్ , ఇమ్రాన్ హష్మీ, మహేంద్ర సింగ్ ధోనీ లాంటి ప్రముఖుల పేర్లు, వివరాలను కూడా నేరగాళ్లు ఉపయోగించారని షహద్ర రోహిత్ మీనా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) తెలిపారు. అయితే ఈ మోసానికి ముందు వారు రూ. 21.32 లక్షల విలువైన వస్తువులను కొనుగోలు చేశారన్నారు. దాంతో అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకున్నట్టు వెల్లడించారు. వారిలో పునీత్, మొహమ్మద్ ఆసిఫ్, సునీల్ కుమార్, పంకజ్ మిషార్, విశ్వ భాస్కర్ శర్మ అనే ఐదుగురు నిందితులు ఉన్నారు. అరెస్టు చేసిన తర్వాత ఆ ఐదుగురిని విచారించగా.. గూగూల్ నుండి ప్రముఖుల జీఎస్టీ వివరాలను పొందేవారమని తెలిపారు. జీఎస్టీఐఎన్ లోని మొదటి రెండు అంకెలు రాష్ట్ర కోడ్, తదుపరి 10 అంకెలు పాన్ నంబర్ అని వారికి బాగా తెలుసు. అందుకే వారికి మోసం చేయడం ఈజీగా మారిపోయిందని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో ఇంకా విచారణ జరుగుతున్నందున మరిన్ని వివరాలు వెల్లడించలేమని మీనా తెలిపారు. సెలబ్రిటీల పుట్టిన తేదీల వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, దీంతో పాటు వారి పాన్ నెంబర్ల వివరాలను సేకరించారని, వీడియో వెరిఫికేషన్ సమయంలో నిందితులు పలనా సెలబ్రిటీ ఫొటోను పోలినట్టు ఉండే వ్యక్తితో వెరిఫికేషన్ ప్రాసెస్ పూర్తి చేసేవారని విచారణలో తేలింది. ఉదాహరణకు అభిషేక్ బచ్చన్ పాన్ కార్డులో ఉన్న ఫొటోకు ముఖం మ్యాచ్ అయ్యే వ్యక్తితో వెరిఫికేషన్ చేయించారు. ఈ ముఠా ఆధార్ కార్డ్ వివరాలను కూడా ఫోర్జరీ చేసినట్టు తేలింది. ఈ వివరాలన్నీ లభించిన తర్వాత క్రెడిట్ కార్డులకు అప్లై చేశారు. వీడియో వెరిఫికేషన్ సమయంలో వారి ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగితే, అప్పటికే సిబిల్ నుంచి సేకరించిన వివరాలు ఉండటంతో సులువుగా సమాధానం ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తదుపరి విచారణ కొనసాగుతోంది. ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి క్రెడిట్ కార్డులు పొందేందుకు వారు ఇదే పద్ధతిని ఉపయోగించి ఉంటారని అనుమానిస్తున్నారు. ఈ మోసగాళ్లు పాన్, ఆధార్ నంబర్ వంటి వివరాలను అప్‌లోడ్ చేయడం ద్వారా తమ యాప్ ద్వారా కంపెనీని సంప్రదించారని కంపెనీ వివరించింది. అందుకే వారి పేర్లపై క్రెడిట్ కార్డులు జారీ చేసినట్టు తెలిపింది. కంపెనీ చేసిన ఫిర్యాదు ప్రకారం, 'ఒకే డివైజ్ ఉపయోగించి అనేక ఆన్- బోర్డింగ్ ప్రయత్నాలు జరుగుతున్నాయని తమ సిస్టమ్‌కు హెచ్చరిక వచ్చింది. దాంతో తామ ఈ మోసం గురించి తెలుసుకున్నామని, నిందితులు ఏడు డివైజ్‌ల నుంచి 83 పాన్ వివరాలను ఉపయోగించి క్రెడిట్ కార్డులు తీసుకోవడానికి ప్రయత్నించారని తెలిపారు. డాక్యుమెంట్‌లో ఉన్న అడ్రస్‌లకు ఫిజికల్ క్రెడిట్ కార్డులు కూడా పంపించామని వివరించింది.

**తెలంగాణలో బిజెపికి స్థానం లేదు**

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి) చేస్తామని ప్రజలకు భరోసాను ఇచ్చారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై విరుచకపడ్డారు. పలుమార్లు స్థానిక అంశాలను తీసుకొని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతున్న సేపు యువకులు ఈలలు, చప్పట్లతో కేరింతలు కొట్టారు. ఎంపీ బండి సంజయ్‌కి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. కొన్ని రోజులుగా నాయకులు, కార్యకర్తలు స్తబ్దతగా ఉన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో పెళ్లి అయిన నిర్వాసిత యువతులకు పరిహారం ఇవ్వకుంటే వారి ఉసురు తగులుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను వివరించారు.

**రెండోరోజూ బిఆర్ఎస్ ధర్నాలు**

## గ్యాస్ ధరల పెంపు మండిపడ్డ నేతలు

(మొదటి పేజీ తరువాయి) పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు నల్లజెండాలు, ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తంచేశారు. కట్టెల మోపులు నెత్తినపెట్టుకుని మహిళలు ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్ర రాజధానిలో కూడా ఆందోళనలు మిన్నంటాయి. హైదరాబాద్ ఫిలింనగర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ధర్నాలో మహిళలు భారీగా పాల్గొన్నారు. గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లిలోని ఎల్లమ్మబండలో ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మోదీ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి, విప్ ఆరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ఐడీపీఎల్ చౌరస్తాలో రెండో రోజుప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి .నల్లగొండ క్లాక్ టవర్ లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మహా ధర్నాను ప్రారంభించారు. కుమ్రంభీం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, పలు మండలాల ఎంపీపీ, జడ్పీటీసీలు పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గ్యాస్ సిలిండర్లతో మహా ధర్నా నిరసన కార్యక్రమం.. చేపట్టారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ధరలను అదుపుచేయడంలో విఫలమైన ప్రధాని మోదీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ధర్నాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా, ఆందోళన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకే గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. 2024లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. కంటోన్మెంట్‌లోని ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ఆర్మీ హాస్పిటల్‌లోకి అనుమతించడంలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మంజూరయిందని చెప్పారు. కంటోన్మెంట్‌లో గతంలో 15 రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరిగేదని, నేడు ప్రతినిత్యం నీరు అందుబాటులో ఉన్నదని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేసేందుకే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిందన్నారు.కేంద్ర బీజేపీ ప్రభృత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సికింద్రాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా, ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కంటోన్మెంట్ లో గతంలో 15 రోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరిగేది.. కానీ నేడు ప్రతినిత్యం సరఫరా జరుగుతుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేసేందుకే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందన్నారు.

## హైదరాబాద్ నగరంలో పరువు హత్య

(మొదటి పేజీ తరువాయి)చేసుకున్న ఈ జంట.. ఎవరి ఇంట్లో వాళ్లు ఉంటూనే అప్పుడప్పుడూ కలుసుకుంటున్నారు. వీరిద్దరిపై నిఘా పెట్టిన యువతి కుటుంబసభ్యులకు పెళ్లి చేసుకున్నారన్న విషయం తెలిసింది. ఈ క్రమంలో తమ బిడ్డను తమకు కాకుండా చేశాడన్న హరీష్ అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. ఇందులో భాగంగా హరీష్, ఆ యువతి కదలి కలపై నిఘా పెట్టి అదును కోసం ఎదురు చూశారు. దూలపల్లి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో వీరిద్దరిని చూసిన బంధువులు ఒక్కసారిగా ఎటాక్ చేశారు. దూలపల్లిలో నడిరోడ్డుపై ఆమె ముందే హరీష్‌ను పాశవికంగా హత్య చేసి.. అనంతరం ఆ యువతిని తమ వెంట తీసుకెళ్లిపోయారు. వేరే వర్గానికి చెందిన యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కారణంతోనే తమ కుమారుడిని హత్య చేశారని హరీశ్ కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా యువతి కుటుంబసభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే, హరీశ్‌ను వారే హత్య చేసినట్లు పేర్కొన్నారు. హరీష్ .. గత కొంతకాలంగా ఎల్లారెడ్డిగూడలోని ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఈ విషయం తెలిసి యువతి కుటుంబ సభ్యులు పద్ధతి మార్చుకోవాలంటూ హరీష్ ను హెచ్చరించారు. ఈ క్రమంలోనే 10 రోజుల క్రితం ఆమెను తీసుకెళ్లి.. పెళ్లి చేసుకున్నాడు. యువతి తమ కుటుంబ సభ్యులను ఎదిరించి హరీష్ ను పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరూ కొత్తకాపురం పెట్టి ఉంటున్నారు. గత 10 రోజుల నుండి హరీష్ కోసం సూరారంలోని అన్ని కాలనీల్లోనూ యువతి కుటుంబ సభ్యులు వెతికారు. అయినా ఎక్కడా ఆచూకీ లభించలేదు. గత నెల 24వ తేదీన యువతి కుటుంబ సభ్యులు, బంధువులు సుమారు 30 మంది హరీష్ ఇంటి వద్ద గొడవ చేసినట్లు సమాచారం. మార్చి 1వ తేదీన హరీష్ తన సోదరి ఉంటున్న దూలపల్లి ప్రాంతానికి వెళ్లాడు. యువతి కుటుంబ సభ్యులు రెక్కీ నిర్వహించి హరీష్ ను బుధవారం రాత్రి 9 గంటల సమయంలో రోడ్డుపై దారుణంగా హత్య చేసి.. పారిపోయారు. హరీష్ ఫ్రెండ్ ద్వారా సమాచారం తెలుసుకున్న యువతి బంధువులు.. రెక్కీ నిర్వహించి

## హాథ్ సే హాథ్ జోడో యాత్ర కు భద్రత

**రేవంత్‌రెడ్డి పిటిషన్ పై హైకోర్టు విచారణ**

**హైదరాబాద్, మార్చి 3 (సమసమాజం):** రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర' కు భద్రత పెంచాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రేవంత్‌రెడ్డి పాదయాత్ర జరిగే అన్నిప్రాంతాల్లో.. ఇప్పటికే భద్రత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అలాగే ఫ్యాక్స్ కాపీని న్యాయవాది హైకోర్టుకు సమర్పించారు. వాదనలు విన్న న్యాయస్థానం పాదయాత్రకు భద్రత కల్పిస్తే విచారణ కొనసాగించాల్సిన అవసమేంటని ప్రశ్నించింది. డీజీపీ ఆదేశాలకు అనుగుణంగా భద్రత ఇస్తున్నారో లేదో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 6కు వాయిదా వేశారు. ఁాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు అనుబంధంగా హాథ్‌సే హాథ్ జోడో యాత్రను టీపీసీసీ చేపట్టింది. ఫిబ్రవరి 6వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకే యాత్ర నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. రాచరికానికి వ్యతిరేకంగా ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన వనదేవతలు సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. మొత్తం రెండు నెలల పాటు అన్ని నియోజకవర్గాల్లో కొనసాగనుంది. ప్రతీ ఇంటికి కాంగ్రెస్ స్టిక్కర్ అంటించడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే సహజ స్వేచ్ఛను వినియోగించుకుని నేతలు తమదైన శైలిలో వారివారి నియోజకవర్గాల్లో జోడో యాత్రను నిర్వహిస్తున్నారు.

# మూడోటెస్టులో టీమిండియా పరాజయం

## 9 వికెట్ల తేడాతో ఓటమి చెందిన రోహిత్ సేన

- వికెట్ కోల్పోయి 78 రన్స్ చేసిన ఆస్ట్రేలియా
- నాలుగు టెస్టుల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో భారత్







**ఇండోర్, మార్చి 3 (సమసమాజం):** అనుకున్నట్లుగానే మూడో టెస్టు మూడు రోజులకే ముగిసింది. అద్భుతాలు ఏం జరగలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టులో ఆస్ట్రేలియా 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 76 పరుగుల చిన్న టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆసీస్ జట్టు 78 రన్స్ చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఖవాజా వికెట్ మాత్రమే భారత బౌలర్లు తీయగలిగారు. అయితే..తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్ (28), ట్రావిస్ హెడ్ (49) పరుగులతో కాస్త దూకుడుగా ఆడారు. వీరిద్దరు నిలకడగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు. భారత్ స్పిన్నర్లు ఏమైనా అద్భుతం చేస్తారని భావించిన అభిమానులకు నిరాశే మిగిలింది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా 2-1 ఆధిక్యంలో



భారత్ కొనసాగుతోంది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 33.2 ఓవర్లలో 109 పరుగులకే కుప్పకూలింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో టీమిండియా బ్యాటింగ్ అనుకున్న విధంగా ఆడకలేకపోయారు. ఆసీస్ బౌలర్ల ధాటికి బ్యాటర్లు చేతులెత్తేశారు. ఆసీస్ బౌలర్లలో కునేమన్ 5 వికెట్లు తీసి భారత బ్యాటింగ్ ఆర్డర్?ను దెబ్బతీశాడు. ఇక..తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జట్టు..76.3 ఓవర్లలో 197 పరుగులు చేసింది. ఖవాజా 60 రన్స్ చేయడంతో ఆస్ట్రేలియా జట్టు ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది. భారత్ బౌలర్లలో జడేజా తన మాయాజలాన్ని మరోసారి నిరూపించి 4 వికెట్లు తీసుకున్నాడు. అశ్విన్ 3, ఉమేష్ 3 వికెట్లు తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 87 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. అనంతరం సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఆసీస్ బౌలర్లు మరోసారి రెచ్చిపోయారు. భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కోలుకోలేని దెబ్బ తీశారు. స్పిన్నర్ నాథన్ లియోన్ (8/64) ధాటికి భారత్ బ్యాటర్లు పెవిలియన్ బాట పట్టక తప్పలేదు. ఓపెనర్ రోహిత్ (12), గిల్ (5) వెంటనే అవుటయ్యాక.. క్రీజులోకి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్ కంటే దారుణంగా బ్యాటింగ్ ఆరంభించింది. వికెట్లు పడుతున్న క్రమంలో పుజారా జట్టుకు అండగా నిలిచి 142 బంతుల్లో 59 రన్స్ చేసి టీమిండియాను ఆదుకున్నాడు. జడేజా, కోహ్లీ, అయ్యర్, కీపర్ భరత్?లు కూడా నిరాశపరిచారు. దీంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో భారత్ 60.3 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్ అయ్యింది.




# సాకర్ దిగ్గజం లియోనల్ మెస్సీకి బెందిరింపు లేఖలు




**న్యూఢిల్లీ, మార్చి 3 (సమసమాజం):** సాకర్ దిగ్గజం లియోనల్ మెస్సీకి కొందరు దుండగులు బెందిరింపు లేఖలు పంపారు. ఈ ఘటన మెస్సీ సొంత నగరం రొసారియోలో జరిగింది. మెస్సీ భార్య కుటుంబానికి చెందిన సూపర్ మార్కెట్ పై ఇద్దరు దుండగులు తెల్లవారుజామున 14 రౌండ్ల కాల్పులు జరిపారు. అక్కడ 'మెస్సీ, నెక్ట్స్ నువ్వే. నీ కోసం ఎదురు చూస్తున్నాం. జావ్కిన్ ఓ నార్కో (డ్రగ్ డీలర్). అతను మిమ్మల్ని కాపాడలేడు' అనే లేఖను వదిలిపెట్టి వెళ్లిపోయారు. అయితే, సూపర్ మార్కెట్ మూసి ఉండటంతో ఎవరికి ఎలాంటి గాయాలు కలుగలేదు. అయితే, ఈ దాడి నగరంలో గందరగోళం సృష్టించడానికి తప్ప వేరే ఉద్దేశం లేదని రొసారియో పోలీసులు స్పష్టం చేశారు. 'దీనివల్ల దుండగులకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదు. వైరల్ అవ్వడానికి, ప్రజలు ఈ ఘటన గురించి కొంతకాలం మాట్లాడుకోవడానికి, వాళ్లపై దృష్టిని మరల్చ డానికే ఇలా ఎలాన్ చేస్తున్నారు. ఇదంతా డ్రగ్ మాఫియా పనే. దీనివల్ల ఎవరికి ఎలాంటి ప్రమాదం లేద'ని అన్నారు.

# అర్జెంటీనా కెప్టెన్ మెస్సీ అద్భుత గిఫ్ట్

### బంగారు పూతతో ఉన్న ఐఫోన్ల బహుకరణ

**బ్యూనస్ఎయిర్స్, మార్చి 3 (సమసమాజం):** ఫిఫా వరల్డ్ కప్ గెలిచిన అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ జట్టు సహచరులు, సహాయ బృందానికి అద్భుతమైన గిఫ్ట్ ఇవ్వాలని నిర్ణయించాడు. ఇందుకోసం అతడు 35 ఐ-ఫోన్లను ప్రత్యేకంగా తెప్పించాడు. 24 క్యారెట్ల బంగారం పూత పూసిన ఒక్కో ఐ ఫోన్-14పై ఆయా ఆటగాడి పేరు జెర్సీ నెంబర్‌తోపాటు అర్జెంటీనా జట్టు లోగోను పొందుపరిచారు. ఈ ఫోన్ల విలువ రూ. 1.73 కోట్లట ! కెరీర్‌లో తొలిసారి ఫిఫా ప్రపంచ కప్ అందుకొన్న మెస్సీ..ఈ అపురూప క్షణాలను జట్టుతో కలిసి మరింత అపురూపం చేసుకోవాలని అనుకున్నాడట. వాచ్‌లు కాకుండా ప్రత్యేకంగా మరేదైనా గిఫ్ట్ ఇవ్వాలని తలచిన మెస్సీ..స్మార్ట్‌ఫోన్లకు అధునాతన డిజైన్లు రూపొందించే లండన్‌కు చెందిన ప్రఖ్యాత సంస్థ 'ఐ డిజైన్ గోల్డ్' సంస్థ సీఈవో బెన్ లైన్స్‌ను సంప్రదించాడు. దాంతో ఈ గోల్డ్ ఐఫోన్ల ఐడియాను అతడు ఇచ్చాడు. ఇది ఎంతో నచ్చడంతో ఓకే చెప్పిన మెస్సీ ఆ ఫోన్లను తెప్పించాడు.






# ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా మెగ్ లానింగ్

**న్యూఢిల్లీ, మార్చి 3 (సమసమాజం):** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా మెగ్ లానింగ్ వ్యవహరించనుంది. లానింగ్ కెప్టెన్సీలోనే ఆసీస్ ఏకంగా నాలుగు టీ20 వరల్డ్‌కప్‌లను అందుకోవడం విశేషం. ఇక జట్టు వైస్ కెప్టెన్‌గా జెమీమా రోడ్రిగ్స్ ఉండనుంది. అలాగే ఈ లీగ్‌లో ఉన్న ఐదు జట్లలో మూడింటిని ఆసీస్ అమ్మాయిలే నడిపించనుండడం గమనార్హం. శనివారం తొలి సీజన్ ఆరంభం కానుండగా... ఢిల్లీ తమ మొదటి మ్యాచ్‌ను 5న ఆర్సీబీతో ఆడనుంది.







## కొమ్రుంభీమ్, సీత పాత్ర నటులకు హెచ్‌ఎఫ్‌సీఏ అవార్డులు

అంతర్జాతీయ స్థాయిలో ఆర్ఆర్ఆర్ సినిమాకి అవార్డుల పంట పండుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులని గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ తాజాగా హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్ అసోసియేషన్ అవార్డులని కూడా గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఏకంగా నాలుగు విభాగాలలో ఈ మూవీ హెచ్సీఏ అవార్డులని గెలుచుకుంది. ఇక స్పాట్ లైట్ అవార్డులని కూడా ఆర్ఆర్ఆర్ సినిమాకి గాను రామ్ చరణ్ కి అందించారు. ఏవో కారణాల వలన అవార్డు తీసుకోవడానికి తారక్ రాలేకపోయారని క్లారిటీ ఇచ్చారు. దీంతో ఎన్టీఆర్ అభిమానులు కొంత శాంతించారు. ఇదిలా ఉంటే మరోసారి హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్ అసోసియేషన్ స్పాట్ లైట్ అవార్డులపై ట్వీట్ చేసింది. కొమరం భీమ్ పాత్రకి గాను తారక్, సీత పాత్రకి గాను అలియా భట్ కి స్పాట్ లైట్ అవార్డులు ప్రధానం చేస్తున్నామని తెలిపారు. వీటిని వచ్చే వారం నేరుగా ఎన్టీఆర్ అలియా భట్ కి పంపించబోతున్నట్లు చెప్పారు. ఆ అవార్డులకి సంబందించిన ఫోటోలని కూడా ట్విట్టర్ లో షేర్ చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రామ్ చరణ్ పై విమర్శలు చేసిన అందరికి కూడా హెచ్సీఏ ఎలా ట్వీట్ లతో ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది అనే మాట ఇప్పుడు వినిపిస్తుంది. అయితే హెచ్సీఏ పెట్టిన ట్వీట్ క్రింద మెగా అభిమానులు వరుసగా కామెంట్స్ పెట్టి ట్రోల్ చేస్తూ ఉండటం గమనార్హం.





# గ్యాంగ్ లీడర్..సింహాల విడుదలకు రెడీ

టాలీవుడ్‌లో కొన్నాళ్లుగా రీ రిలీజ్ ట్రెండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా.. ఈ స్టార్ హీరో కెరీర్‌లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఘరానా మొగుడు రీ రిలీజ్ చేశారు. చిరంజీవి మరో హిట్ గ్యాంగ్ లీడర్ కూడా రీ రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే ఇక ఈ సారి మరో స్టార్ హీరో బాలకృష్ణ వంతు వచ్చేసింది. బాలకృష్ణ నటించిన చెన్నకేశవ రెడ్డి ఇప్పటికే మరోసారి థియేటర్లలో సందడి చేసింది. ఇక తాజాగా పక్కా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనును పరిచయం చేసిన చిత్రం సింహా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. బాలకృష్ణ-బోయపాటి కాంబో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన సింహా కూడా రీరిలీజ్‌కు రెడీ అయింది. మార్చి 11న థియేటర్లలో సింహాతో మరోసారి గర్జించేందుకు రెడీ అవుతున్నాడు బాలకృష్ణ. ఈ చిత్రంలో స్నేహా ఉల్లాల్, నయనతార, నమిత ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటించారు. 2010లో టాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాల్లో టాప్‌లో నిలిచింది సింహా. ఈ చిత్రంలో వేణు మాధవ్, కేఆర్ విజయ, చలపతి రావు కీలక పాత్రల్లో నటించారు. సింహా చిత్రానికి దివంగత మ్యూజిక్ డైరెక్టర్ చక్రి సంగీతం అందించారు. సింహా పాటలన్నీ ఆల్‌టైమ్ ఫేవరేట్ హిట్స్ గా నిలిచాయి. ఈ చిత్రాన్ని పరుచూరి కిరీటి నిర్మించారు. బాలకృష్ణ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్‌బీకే 108లో నటిస్తున్నాడు. ÷న్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీలీల కీలక పాత్రలో నటిస్తోంది. షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది.

# పవన్‌తో హరీష్ శంకర్ సినిమా

### ఇంకా పట్టాలకెక్కక పోవడంపై అసహనం



బాలీవుడ్ క్రేజీ డైరెక్టర్స్‌లో హరీష్ శంకర్ ఒకరు. షాక్ తో డైరెక్టర్ గా మొదలైన ఆయన కెరీర్ మొదటి సినిమా తప్ప మిగతా అన్ని సినిమాలు సక్సెస్ అయ్యాయి. అందుకే హరీష్ శంకర్ డైరెక్షన్ లో సినిమా అంటే మినిమం గ్యారెంటీ హిట్ అనే నమ్మకం ప్రేక్షకుల్లో కూడా ఉంది. అయితే ఈ డైరెక్టర్ సినిమాల విషయంలో చాలా లేట్ చేస్తాడు అన్న టాక్ కూడా ఉంది. తన చివరి సినిమా గద్దలకొండ గణేష్ 2019లో వచ్చింది. అంటే తన నెక్స్ట్ సినిమా కోసం నాలుగు ఐదేళ్లు గ్యాప్ తీసుకున్నాడు. ఇది తన వల్ల వచ్చిందా లేక కాంబినేషన్ సెట్ అవక తీసుకున్నాడా అన్నది పక్కన పెడితే లేటెస్ట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా ముహూర్తం పెట్టుకున్నాడు హరీష్ శంకర్. ఈ కాంబో సినిమా ఏడాది క్రితమే ఎనౌన్స్ మెంట్ వచ్చినా ఇప్పటికీ సెట్స్ మీదకు వెళ్లకపోవడం విశేషం. ఇదిలా ఉంటే హరీష్ శంకర్ కేవలం పవన్ తో సినిమా తీయడానికి ఇన్నేళ్ల టైం వేస్ట్ చేసుకున్నాడా అన్న టాక్ బలంగా వినిపిస్తోంది. అతనికి హీరో అంటే పవన్ ఒక్కడేనా.. వేరే హీరోలతో సినిమా చేయడా అంటే ఎందుకు చేయడం అతని మొదటి రెండు సినిమాలు మాస్ మహరాజ్ రవితేజతో చేశాడు.. ఆ తర్వాత సాయి ధరం తేజ్ అల్లు అర్జున్ ఎన్.టి.ఆర్ లతో చేశాడు కదా అంటున్నారు. మరి పవన్ సినిమా లేట్ అవుతుంది అనుకున్నప్పుడు మరో హీరో సినిమా చేస్తే బాగుండేది కదా అని కొందరి అభిప్రాయం. టాలెంట్ ఉన్న డైరెక్టర్ ఇలా నాలుగు ఐదేళ్లకు ఒక సినిమా చేస్తే అతని ఖాతాలో హిట్ సినిమా ఉండొచ్చేమో కానీ కెరీర్ పరంగా అతనికి ఏమాత్రం జోష్ ఉండదు. కేవలం పవన్ లేదా ఇతర స్టార్స్ తోనే సినిమాలు అన్న పంథా కాకుండా యువ హీరోలతో కూడా సినిమాలు చేస్తే బెటర్ అన్న వాదన వినిపిస్తోంది.ప్రస్తుతం హరీష్ శంకర్ పవన్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది పూర్తవుతుందా లేదా నెక్స్ట్ ఇయర్ దాకా వెళ్తుందా అన్నది కూడా క్లారిటీ లేదు.

# ఫైటర్ పైలట్‌గా వరుణ్ తేజ్

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం వార్ డ్రామా నేపథ్యంలో చేస్తున్న చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటిస్తున్నాడు. కాగా ఈ ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనేది క్లారిటీ ఇచ్చారు మేకర్స్. మాజీ మిస్ యూనివర్స్ మానుషి ఛిల్లార్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ విషయాన్ని స్పెషల్ లుక్ ద్వారా తెలియజేశారు మేకర్స్. యదార్థ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కు నివాళులర్పిస్తూ తెరకెక్కిస్తున్నారు. ఇందులో మానుషి ఛిల్లార్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది. తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న చిత్రానికి సంబంధించి మేకర్స్ ఇప్పటికే పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. సోనీ పిక్చర్స్-రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుణ్ తేజ్ ఇప్పటికే గాండివధారి అర్జున సినిమాలో కూడా నటిస్తున్నాడు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన గాండివధారి అర్జున మోషన్ పోస్టర్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in